ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
27-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 85

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




# జీఎంఆర్ ఏరోపార్క్ లో సఫ్రాన్ సెంటర్

## వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

## అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్

తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూస్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=ూ)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ

2లో



# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

## చైనా మాటలు ఎన్నటికీ లెక్కచేయం

## అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించింది

- చైనా రెచ్చగొట్టే ప్రకటన మానుకోవాలి
- చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలి
- భవిష్యత్తులో దీనికి పరిణామాలు తప్పవు
- విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడి

2లో




# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన

**హైదరాబాద్, ప్రభాత సూర్య** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# అవినీతి అనకొండ సిఎం రేవంత్

## మున్సిపాలిటీల విలీనం దారుణం

## మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

**వరంగల్, ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు.

2లో



# హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్నిప్రమాదం

## 36 మంది మృతి..

## 280 మంది మిస్సింగ్

## 35 అంతస్తుల భవనంలో మంటలు

**హాంగ్‌కాంగ్,ప్రభాత సూర్య :** హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 38 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో

2లో



# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు

ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది

తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

# రవి సినిమాలు పైరసీ చేయలేదు

## ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

## విచారణలో కీలక విషయాలు వెల్లడి

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు.



# పాకిస్తాన్ జైల్లో ఇమ్రాన్ ఖాన్ హత్య..!!

## ఆఫ్ఘన్ మీడియా సంచలన ప్రకటన

## ఆరోపణలను ఖండించిన పాకిస్తాన్



2లో

# భయాన్ని బలహీనపరుస్తున్నారు

## పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

## రాయితీలు ఇవ్వడం సరికాదు

## ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది

## ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు



# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ? ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

## విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు

30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం

తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు

విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!

2లో

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల

# అవకతవకలు

## ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకు తిరస్కరించారు

- పతి నిర్ణయంలో కమీషన్..ఇదే రేవంత్ పాలన"
- రేవంత్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం.

2లో

# అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య** దాదాపు 5 ఏళ్ల తరువాత భారత్, చైనా మధ్య సంబంధాలు కుదట పడుతున్నాయని భావిస్తున్న తరుణంలో మరో వివాదం మొదలైంది. అరుణాచల్ ప్రదేశ్ గురించి చైనా చేసిన రెచ్చగొట్టే ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చైనాకు సమాధానమిస్తూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగమని, విడదీయరాని భాగమని అన్నారు. చైనా చేసే ఏ ప్రకటన కూడా ఈ వాస్తవాన్ని మార్చలేదని స్పష్టం చేశారు. అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఒక భారత పౌరుడిని ఏకపక్షంగా నిర్బంధించినందుకు సంబంధించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చేసిన ప్రకటనలు చూశాం. ఆమెకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉంది. షాంఘై అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జపాన్‌కు తన తదుపరి ప్రయాణం చేయాల్సి ఉంది. నిర్బంధం సమస్యను చైనాతో గట్టిగా లేవనెత్తాం. అంతర్జాతీయ విమాన ప్రయాణాన్ని నియంత్రించే అనేక నిబంధనలను ఉల్లంఘించిన వారి చర్యపై చైనా అధికారులు ఇంకా మాకు క్లారిటీ ఇవ్వలేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. చైనా అధికారుల చర్యలు తమ దేశ నిబంధనలను కూడా ఉల్లంఘిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని దేశాల పౌరులకు 24 గంటల వరకు వీసా రహిత ప్రయాణానికి అనుమతిస్తుంది. బ్రిటన్‌లో నివసిస్తున్న భారత పౌరురాలు పేమా వాంగ్‌జోమ్ థోంగ్‌డోక్ నవంబర్ 21న లండన్ నుండి జపాన్‌కు వెళుతున్నారు. ఆమె మూడు గంటల పాటు నిర్ణయించిన స్టాప్ ఒక పీడకలగా మారింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమె పాస్‌పోర్ట్‌ను అరుణాచల్ ప్రదేశ్ ఆమె జన్మస్థలం అని రాసి ఉండటం వల్ల చట్టవిరుద్ధమని ప్రకటించారని పేర్కొన్నారు. థోంగ్‌డోక్‌తో జరిగిన సంఘటన గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడారు. ఆమెపై ఎలాంటి నిర్బంధ చర్యలు, నిర్బంధం లేదా వేధింపులు జరగలేదని పేర్కొన్నారు. చైనా సరిహద్దు తనిఖీ అధికారులు చట్టాలు, నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను పూర్తి చేశారు. సంబంధిత వ్యక్తి యొక్క చట్టపరమైన హక్కులు, ప్రయోజనాలను పూర్తిగా రక్షించారని తెలుసుకున్నాం" అన్నారు. థోంగ్‌డోక్‌తో చేసిన ప్రవర్తనపై భారతదేశం (అధికారిక దౌత్య నిరసన)పై చైనా మరోసారి రెచ్చగొట్టే ప్రకటన చేసింది. మావో నింగ్ అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా వాదనలను కూడా ప్రస్తావించారు. చైనా వారు జాంగ్‌నాన్ లేదా దక్షిణ టిబెట్ అని ఆ ప్రాంతాన్ని పిలుస్తామని చెప్పారు. "జాంగ్‌నాన్ చైనాలో భాగం. భారతదేశం ద్వారా చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసుకున్న అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా ఎప్పుడూ గుర్తించలేదు" మరోసారి చైనా కయ్యానికి కాలు దువ్వుతోంది. అయితే చైనా తీరును భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. చైనా ఇకనైనా తన తీరును మార్చుకోవాలని, భవిష్యత్తులో దీనికి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య** రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్దను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు. ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్‌ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి.

## ఇమ్రాన్ ఖాన్ హత్య..!!



**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో 'రహస్యంగా' చంపేశారని ఆఫ్ఘాన్ మీడియా ప్రకటించింది. అయితే, పాకిస్తాన్ ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ ఆరోపణలను ఖండించారు. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని చెబుతోంది. ఆఫ్ఘన్ మీడియా చేసిన ప్రచారంతో రావల్పిండిలోని అడియాలా జైలు వద్ద వేలాది మంది పీటీఐ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఆఫ్ఘాన్ న్యూస్ వెబ్‌సైట్ 'అఫ్ఘానిస్తాన్ టైమ్స్' మంగళవారం రాత్రి సంచలన ప్రకటన చేసింది. "పాకిస్తాన్‌లోని విశ్వసనీయ మూలాలు తెలిపిన సమాచారం ప్రకారం, పీటీఐ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలులో రహస్యంగా చంపేశారు. అతని శవాన్ని జైలు నుంచి బయటకు తరలించారు" అని ఆ వార్తలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలు 'కాబుల్ ఫ్రంట్‌లైన్' వంటి ఇతర ఆఫ్ఘాన్ మీడియా ఔట్‌లెట్లలో కూడా విస్తృతంగా ప్రచారం అయ్యాయి. 'పాకిస్తాన్ సైన్యంలోని రహస్య వ్యక్తులు' ఇచ్చిన సమాచారం అని చెప్పుకున్నారు. కానీ ఎలాంటి ఆధారాలు లేవు. పాకిస్తాన్ అధికారులు ఈ ఆరోపణలను 'తప్పుడు వార్త'గా ఖండించారు. "ఇమ్రాన్ ఖాన్ క్షేమంగా ఉన్నాడని.. అతనికి ఎలాంటి హాని జరగలేదు. ఈ రూమర్‌లు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశించినవి" అని పాకిస్తాన్ సమాచార మంత్రిత్వ శాఖ అధికారులు ప్రకటించారు. అడియాలా జైలు సూపరింటెండెంట్ కూడా ఖాన్ ఆరోగ్యం బాగుందన్నారు. అతను తన ట్విట్టర్ ఖాతాను కూడా జైలు నుంచి నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు తప్పు అని ఇస్లామాబాద్ కోర్టులో సోమవారం స్పష్టం చేశారు. పాకిస్తాన్ మొబైల్ ఆపరేటర్లు కూడా ఈ రూమర్‌లు 'ఫేక్ న్యూస్'గా గుర్తించి, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ రూమర్ వల్ల పీటీఐ కార్యక్రతలు మండిపడ్డారు. మంగళవారం అడియాలా జైలు వద్ద వేలాది మంది సమావేశమై, ఖాన్ ఆరోగ్యం గురించి సమాచారం కోరుతూ నిరసనలు చేశారు. ఖాన్ సోదరి అలీమా ఖాన్, డాక్టర్ ఉజ్మా, నూరీన్ నియాజీలు జైలు గేటు వద్ద కూర్చుని ధర్నా చేశారు. అయితే, పోలీసులు వారిని బయటకు తీసుకెళ్లారు. 3 రోజులుగా మిమ్మల్ని ఇమ్రాన్ ఖాన్‌తో కలవనీయకుండా ఆపేశారు. అతనికి ఏమైందో తెలుసుకోవాలి అని అలీమా ఖాన్ మీడియా ముందు డిమాండ్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. అవినీతి, రాష్ట్ర ద్రోహం వంటి 20కి పైగా కేసుల్లో అతనిక శిక్ష విధించారు. గత నెలలో అతను సైనిక అధిపతి అసీమ్ మునీర్‌పై తీవ్రంగా విమర్శించాడు. డెమోక్రసీని చీల్చి, 'అసీమ్ లా'ను రుద్దుతున్నారు" అని ఖాన్ పేరిట జైలు నుంచి ప్రకటన విడుదల చేశారు.

## అవినీతి అనకొండ సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు'.

## హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో వృద్ధులు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## భయాన్ని బలహీనపరుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది. ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోందని, దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "రేవంత్ ప్రభుత్వం చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్" అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మోనంగా ఉన్నారని ప్రశ్నించారు.

## నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

# భిన్నత్వంలో ఏకత్వమే భారత రాజ్యాంగం

## తోటరాజు బిజెపి జిల్లా నాయకుడు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్26:** భిన్నత్వంలో ఏకత్వమే భారత రాజ్యాంగం అని బిజెపి జిల్లా నాయకుడు తోటరాజు అన్నారు.బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 స్వాతంత్రం వచ్చిన మన దేశానికి ప్రత్యేకమైన రాజ్యాంగం అంటూ లేదని ఆయన తెలిపారు. అప్పట్లో బ్రిటిష్ వారి విధానాలను అమలుపరుస్తూనే మన నాయకులు ఏడు మంది సభ్యులతో రాజ్యాంగ నిర్మాణం కోసం ఒక కమిటీ ఏర్పాటు చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు తాను తీసుకున్నాడని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలను చుట్టుముట్టి ఆయా దేశాల్లో ఉన్న పరిస్థితులను, ఆయా దేశాల్లో అమలవుతున్న విధానాలను తెలుసుకొని, మన దేశానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని తయారు చేశారని ఆయన తెలిపారు. ప్రపంచంలోకెల్లా లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం మని ఆయన కొనియాడారు. స్వేచ్ఛ, స్వతంత్రం, సౌభ్రాతుత్వం మన రాజ్యాంగం కల్పించిన హక్కులని, మన రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలకు హక్కులు, అవకాశాలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ పదవులు దక్కుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ దేశంలో సామాన్య పౌరుడు నుండి ఉన్నతమైన శిఖరాలకు ఎదిగే ప్రతి పౌరుడికి రాజ్యాంగం రక్షణ కవచంలా ఉంటుందని తెలిపారు. ప్రపంచ దేశాల్లోకెల్లా భారత రాజ్యాంగం ఒక విలువలతో కూడుకున్నదని, కులము, మతము, ప్రాంతీయతత్వము అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ ఒకే రకమైన హక్కులను కల్పించింది భారత రాజ్యాంగమని అన్నారు. భారతదేశమంటేనే అనేక రకాల మతాలతో, కులాలతో, వర్గాలతో మిళితమైన దేశం ఈ దేశంలో అన్ని వర్గాల వారికి అనుకూలంగా భారత రాజ్యాంగాన్ని సువర్ణాక్షరాలతో రాసి పెట్టాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. అందుకే నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగం అమలైన దినముగా దేశం మొత్తం గర్వపడే దినమని ఆయన అన్నారు. నవంబర్ 26వ తేదీని భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. అందుకే ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను సత్కరించుకోవడం అంటేనే భారత రాజ్యాంగాన్ని సత్కరించుకోవడమే అని ఆయన తెలిపారు. ఇప్పటికైనా దేశ ప్రజలలో భారత రాజ్యాంగ విలువలను తెలుసుకొని అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

### తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టీ విజిత



**చౌటుప్పల్.నవంబర్ 26. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈనెల 25 మంగళవారం 2025 -26 క్రీడల సదస్సును పాఠశాల, కళాశాలలో నిర్వహించారు.ఖోఖో, వాలీబాల్, కబడ్డీ,లాంగ్ జంప్, షాట్ పుట్, కుర్చీ ఆట, రన్నింగ్ వంటి పలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి విజిత విద్యార్థులకు బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ.గ్రామ శాఖ. ఆధ్వర్యంలో.ఆర్థిక సహాయం



గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్26:గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన గంగనబోయిన రాములమ్మ గత కొన్ని రోజులుగా.అనారోగ్యంతో బాధపడుతూ గత.మంగళవారం సాయంత్రం. మృతి చెందిన పెద్దకర్మ సందర్భంగా ఈ. వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్ది. ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి భర్త గంగనబోయిన యాదయ్యకు బీఆర్ఎస్ పార్టీ వెల్మకన్నె గ్రామ శాఖ 10000. రూపాయలు ఆర్థిక సహాయం.అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల ఐలయ్య మండల నాయకులు వనం మాజీ అధ్యక్షుడు భీమనపల్లి సత్తయ్య.రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రుద్రగోని వెంకటేష్ ఉపాధ్యక్షుడు భీమనపల్లి రవిశంకర్ అచ్చయ్య పగిళ్ల గణేష్ భీమనపల్లి ప్రవీణ్ భీమనపల్లి రాజు వరుకుప్పల మహేష్ భీమనపల్లి సైదులు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు



**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు-అడిషనల్ యస్పి రమేష్**

**నల్గొండ నవంబర్ 26 ప్రభాత సూర్య :** భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్పి సూచనలు మేరకు అడిషనల్ యస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధాన్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డియస్పి మల్లారెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశాలు వాయిదా

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.రాజేష్




సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో జరగాల్సిన ఎస్ఎఫ్ఐ విస్తృతస్థాయి సమావేశాలు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 26,27,28 తేదీలలో రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ నిజాంబాద్ లో జరుగుతున్నందున మన జిల్లాలో జరగబోయే జిల్లా విస్తృతస్థాయి సమావేశాలు వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. కావున విద్యార్థులు, యాజమాన్యాలకు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, నాయకులు అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లో నిలచిన నీటి సమస్య ను పరిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు..

### మారబోయిన రవియాదవ్ స్వంత ఖర్చుల తో 8వ సారి నీరు మోటార్ లతో తొలగింపు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్ లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోన్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్,హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్‌పాస్ ఉపయోగపడుతుంది ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్‌పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2%-%3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్‌పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జి హెచ్ ఎం సి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ సమస్య పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లమాచునూర్ లో ఘనంగా 76రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలు

### ఏఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉప అధ్యక్షుడు దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచ్ నూర్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలోనవంబర్ 26 బుధవారం ఉదయం 10:00గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ, పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని, స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలయ్యేదని, భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజలకు విద్యా, వైద్యం, అనేక రకాల అనేక రకాల సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు పరిపాలన, రాజకీయ, సామాజిక,ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు మాజి అధ్యక్షుడు కృష్ణ, గోరెమియా, మహాద్ రైమన్,మన్నే శంకరయ్య, అంజయ్య, మాలేషం,దప్పు రాజు, మొండి ఎల్లేష్,మక్కల నర్సిములు,తమలి యాదగిరి, సుంచు శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్26:** నర్సాపూర్ పట్టణ సమీపంలో హైదరాబాద్ నర్సాపూర్ ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా నిర్మించిన ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని కోరారు.స్వామి వారి ఆలయం ప్రధాన రహదారి ప్రక్కన ఉండడం వల్ల జిల్లా లోనే పెద్ద ఆధ్యాద్మిక కేంద్రంగా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు,మరియు పట్టణ వాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు



## రాజ్యాంగదినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం కు ఘన నివాళులు..

**చందానగర్ ప్రభాత సూర్య :** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని బుధవారం తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వారిత్య తుకారం నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాల్లయ్య హాజరయ్యారు చందానగర్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగమే ఒక ఆయుధంగా నిలబడి ఉన్నది అని పేర్కొన్నారు అందుకు నేటి 76వ రాజ్యాంగ దినోత్సవమే సజీవ సాక్ష్యం భారతదేశంలోని విద్య, వైద్యం, ఉద్యోగ తదితర ఆర్థిక రాజకీయ సమాజక పరమైన న్యాయపరమైన చట్టపరమైన రంగంలో సైతం అనేక హక్కుల కల్పించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవనూరి నరసింహ, లక్ష్మి, నవీన్, ఖాజ మియా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న : ఎంపీ రఘునందన్ రావు..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్26:** నర్సాపూర్ పట్టణ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీకి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘునందన్ రావు కు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఎంపీ మాట్లాడుతూ ఆది పరాశక్తి అయ్యప్ప స్వామి అనుగ్రహం తో ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్,ఆంజనేయులు గౌడ్,బుచెష్ యాదవ్,రమేష్ గౌడ్,అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా హరికృష్ణ చారి..

**నియామక పత్రం అందించిన బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్..**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఉద్యమం కార్యవర్గ కార్య చరణ కార్యవర్గం కూర్పు 2026 .. 2027 నియామకంలో భాగంగా తెలంగాణరాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేరిలింగంపల్లి నివాసి శ్రీపురం హరికృష్ణచారి ని నియమించి నియమాక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరిరామచంద్ర యాదవ్. బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు , మండల, గ్రామకమిటీలు ఏర్పాటు చేసి మంచి వ్యక్తులకు బిసి ఉద్యమాన్ని నడిపించి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేసే వాళ్లకు నియమించడం జరుగుతున్నందున ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం రోజు హరికృష్ణ చారిని రాష్ట్ర సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందించడం జరిగింది. ఈ పదవి రెండు సంవత్సరాల పాటు ఉంటుంది.తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక చేపట్టే కార్యక్రమాలు, ఉద్యమ పోరాటంలో భాగంగా అందరితో కలిసి పని చేయాలని సూచిస్తూ అధికారమే అంతిమ లక్ష్యంగా మన పోరాటపటిమని చాటాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా పేదలకు విద్యా వైద్యం ఉపాధి విషయంలో సహాయపడుతూ,కార్యనిర్వాహణ గురించి మొత్తం కార్యవర్గం ప్రణాళిక ప్రకారం 2026 మరియు 2027 కు గాను నియమించడం జరుగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నమ్మకం తో అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఉండాలనిహరికృష్ణ చారిని ఆర్గనై జింగ్ సేక్రటరీగా నియమించడం జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో బటరాజు సంఘం తరపున బంటు రాజు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు

**జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.**



**గట్టుపల్ ప్రభాత సూర్య:26:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు గోసుకొండ. వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) జరుపుకుంటున్నాం.సరిగ్గా 1949లో ఇదే రోజున, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ అందించిన ధర్మగ్రంథాన్ని దేశం ఆమోదించింది. ఏప్రిల్ 14,1891న అణచివేతలో జన్మించిన మహనీయుడు.'విద్యే ఏకైక ఆయుధం'అని నిరూపించి, ప్రపంచ మేధావుల సరసన నిలిచారు. ఆయన జీవితం కేవలం రాజ్యాంగ రచనకు మాత్రమే పరిమితం కాలేదు. మహద్ సత్యాగ్రహం (1927) ద్వారా ప్రజా తాగునీటి హక్కు కోసం,'బహిష్కృత భారత్' పత్రిక ద్వారా చైతన్యం కోసం చేసిన పోరాటాలు అలుపెరుగని యోధుడి ఆత్మగౌరవానికి సాక్ష్యాలు. "చరిత్రను సృష్టించండి,కానీ చరిత్రను మరచిపోకండి"అనే ఆయన నినాదం నేటికీ మన గుండెల్లో స్ఫూర్తిదాయక అగ్నిని రగిలించాలి.అంబేద్కర్ అసలైన శక్తి,ఆయన రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచని ఆర్థిక దార్శనికతలో ఉంది.ఆర్థిక, నీటిపారుదల,విద్యుత్ మంత్రిగా (1942-1946) ఆయన చేసిన అద్భుతమైన కృషిని చరిత్ర సరిగా గుర్తించలేదు.భారత దేశ ఆర్థిక వ్యవస్థకు,విద్యుత్ ఉత్పత్తికి ఆయన చేసిన దిశానిర్దేశం అమోఘం.దామోదర్ వ్యాలీ, హీరాకుడ్ డ్యామ్,సోన్ నది ప్రాజెక్టుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించి,భారతదేశంలో "జాతీయ జల విధానం ఆవశ్యకతను తొలిసారిగా గుర్తించారు."కేంద్రీకఅత విద్యుత్ గ్రిడ్"వ్యవస్థను ప్రతిపాదించి,నేటి మౌలిక వసతులకు ఆనాడే పునాది వేశారు.ఈ నదీ లోయల రూపశిల్పి ఆలోచనలే నేటి దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచాయి.అంబేద్కర్ ఆర్థిక మేధన్సు రాజ్యాంగంలో కంటే, దేశ ఆర్థిక పాలసీలలో ఎంతగా దిశానిర్దేశం చేసిందో చెప్పడానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనే నిదర్శనం.1923లోనే ఆయన రాసిన"ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రుపీ: ఇట్స్ ఆరిజిన్ అండ్ ఇట్స్ సొల్యూషన్"అనే సిద్ధాంత గ్రంథం బ్యాంక్ స్థాపనకు మూలం,హిల్టన్ యంగ్ కమిషన్ ఆయన ఆలోచనలను అధ్యయనం చేసి,దాని ఆధారంగానే 1935 రిజర్వ్ బ్యాంక్ స్థాపించబడింది. ద్రవ్యోల్బణ నియంత్రణ, రూపాయి విలువ స్థిరత్వం, కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థ ఆవశ్యకతపై ఆయన చూపిన అసామాన్య దార్శనికత దేశ ఆర్థిక వ్యవస్థకు చారిత్రక వెన్నుదన్నుగా పనిచేసింది. శ్రామిక వర్గానికి భరోసా: 8 గంటల పనిదినం వెనుక పోరాటం అంబేద్కర్ కేవలం అణగారిన వర్గాల నేతగా మాత్రమే కాదు,సమస్త శ్రామిక వర్గానికి అండగా నిలిచిన పోరాట యోధుడు.కార్మిక శాఖా మంత్రిగా పనిచేసిన కాలంలో (1942-1946), ఆయన కార్మికులకు రోజుకు 8 గంటల పని దినం (గంటల చట్టం,1942),సమాన పనికి సమాన వేతనం,ట్రేడ్ యూనియన్లకు చట్టబద్ధ గుర్తింపు,సెలవు హక్కు మరియు అత్యంత ముఖ్యమైన ప్రావిడెంట్ ఫండ్ వంటి చారిత్రక హక్కులను సాధించారు.8 గంటల పనిదినం అనేది అంతర్జాతీయ కార్మిక పోరాటాల ఫలితమే అయినప్పటికీ,దానిని భారతదేశంలో పటిష్టంగా అమలు చేసి,కార్మిక సంక్షేమానికి నిర్దిష్ట దిశానిర్దేశం చేసింది అంబేద్కర్ కృషే డిసెంబర్ 6,1956న ఆయన తుది శ్వాస విడిచే కొద్ది రోజుల ముందు,ఆయన చెప్పిన చివరి మాటలు నేటికీ దేశాన్ని కుదిపేస్తున్నాయి.రాజ్యాంగం అందించిన రాజకీయ ప్రజాస్వామ్యం కేవలం ఒక సాధనం మాత్రమేనని, సామాజిక ప్రజాస్వామ్యం అంటే సమానత్వం,స్వేచ్ఛ, సౌభ్రాతఅత్వం అనే మూడు సూత్రాలను ప్రజల జీవితంలో నిజం చేయాలని ఆయన హెచ్చరించారు.ఈ మూడు సూత్రాలు విడివిడిగా ఉంటే, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన స్పష్టం చేశారు.నేటి భారతదేశంలో సామాజిక సమానత్వం పూర్తి స్థాయిలో సాధించబడకపోవడం, కులతత్వం,వివక్ష కొనసాగుతుండటం... ఆయన దార్శనికతకు ఎదురవుతున్న తీవ్రమైన అగ్నిపరీక్ష రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా,కేవలం రాజ్యాంగ పుస్తకాన్ని పూజించడం కాదు.దాని వెనుక ఉన్న ఆ విప్లవ స్ఫూర్తిని స్మరించుకోవాలి.అంబేద్కర్ అందించిన విద్య,ఐక్యత, పోరాటం అనే సందేశాన్ని మన జీవితాల్లో భాగం చేసుకోవాలి. ఆయన పటిష్టంగా ఉండాలని కోరుకున్న రాజ్యాంగ సంస్థలు, సామాజిక న్యాయ సూత్రాలు పాలకుల రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతింటున్న నేటి పరిస్థితుల్లో,రాజ్యాంగంలో లేని ఆయన ఆర్థిక,సాంకేతిక, సామాజిక దార్శనికతను అధ్యయనం చేయాలి.కుల మత వివక్ష లేని,ఆర్థిక సమానత్వం కలిగిన న్యాయబద్ధ సమాజాన్ని స్థాపించడానికి కృషి చేయడమే మనం అలుపెరుగని యోధుడికి అందించే

# ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం:పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి అంబేద్కర్ లా కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 26 :** మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం



అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు, అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్రాజ కులస్తులకు సరైన ప్రాధాన్యత నివ్వాలి..

**తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు సంఘ సభ్యుల వినతి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (ప్రభాత సూర్య) :** భట్రాజు కులస్తులను చట్టసభలతో పాటు,బీసీ కార్పొరేషన్ లో సరైన ప్రాధాన్యత నిస్తూ తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంక్షేమ సంఘం తరపున ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించి వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని భట్రాజు సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కూరపాటి కరుణాకర్ రాజు,గౌరవ అధ్యక్షులు చక్రాల రేవతి నంద్ భట్,ఫెడరేషన్ కమిటీ సలహాదారులు అంబటి రవీందర్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వ్యాసభట్టు నరేందర్ రాజు,అడ్వకేట్ సరికొండ శ్రీనాథ్ రాజు,తోపాటు పలువురు సంఘ సభ్యులు కోరారు.ఈ మేరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఫెడరేషన్ కులాలకు పాలకమండలి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మురళీధర్,సభ్యులు తిరుమలగిరి సురేందర్,రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్,తెలంగాణ బిసి ఫెడ రేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బెల్లాపు దుర్గారావు,కీర్తి యుగంధర్, గ్రేటర్ అధ్యక్ష కార్యదర్శులు బనాల శ్రీకాంత్




చారి,పులిరాజు అశోక్,బీసీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం న్యాయవాదులకు అతిథులు అవార్డులు ప్రధానం చేశారు.



# రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వైనాల లింగన్న నియామకం

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### వైనాల లింగన్నకు అభినందనలు & శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కమిటీ సభ్యులు




**నల్లకుంట,నవంబర్ 26( ప్రభాత సూర్య ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గన్ పూర్ మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన చాకలి ఐలమ్మ బొమ్మను చేతిపై చుక్క బొట్టు వేసుకుని తన వీరాభిమానాన్ని చాటుకోవడమే కాకుండా వీరనారి చిట్యాల ఐలమ్మ పాటను రింగ్ టోన్ గా పెట్టుకున్న వైనాల లింగన్నను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ వారికి నియామక పత్రంను అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. ఈసందర్భంగా నూతన సభ్యుడు వైనాల లింగన్న మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి ప్రయోజనాలకోసం వారి అభివృద్ధి కోసం , సంక్షేమం కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానని వారన్నారు. వైనాల లింగన్నకు రాష్ట్ర కమిటీ సభ్యులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, రాష్ట్ర యూత్ కార్యదర్శి కొండ్రాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా కోర్టులో ఘనంగా జాతీయ న్యాయ దినోత్సవం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 26 :** జాతీయ న్యాయ దినోత్సవం (నేషనల్ లా డే) ను పురస్కరించుకొని, ఈ రోజు సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి జి. భవాని చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా, జి. భవాని చంద్ర స్వయంగా 'సంవిధాన ప్రతిజ్ఞ' (కన్స్టిట్యూషన్ ప్లేడ్జి)ను చదివి, అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ విలువలు, న్యాయసేవ, సమాన న్యాయం వంటి అంశాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా వివరించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ,నేషనల్ లా డే మన రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడానికి, ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడానికి ఎంతో ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. న్యాయ సేవా సంస్థలు, లోక్ అదాలతలు, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ప్రజలకు వేగవంతమైన మరియు అందుబాటు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు: కె. జయంతి డాక్టర్ పి. పి. కృష్ణ అర్జున్,జి. సునీత రవీంద్ర రెడ్డి, శ్రీలేఖ, డి. వి. ఆర్. తేజో కార్తిక్, బి. సౌజన్య,ఆర్. అనిత, దుర్గా రాణి,ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి వెండి ఆభరణాల కోసం రూ. 1,01,000 లక్షలు విరాళం

### అందజేసిన సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్

**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రభాత సూర్య) :** సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ ఆలయాలకు విరాళం అందించడంలో, నిరుపేదలకు చేయూతనియడంలో ఎల్లప్పుడు ముందుండి తన సేవా భావాన్ని తెలుపుతున్నారు. బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్కంద షష్టి జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ పద్మా నగర్ లో గల స్కందగిరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి వెండి ఆభరణాల కోసం రూ.1,01,000 లక్షల విరాళాన్ని శ్రీ కృష్ణన్ రాజమని మేనేజింగ్ ట్రస్టీ కి సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం, సంజయ్ యాదవ్, అనురాధ యాదవ్, లయన్ సంజయ్ పాల్గొన్నారు.



# తెలంగాణ లో 2028 ఎన్నికల్లో రాబోయేది బీసీ ప్రభుత్వమే

### బీసీలకు న్యాయం జరగాలంటే అది కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే సాధ్యం

### రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో యువత పోటీ చేయాలి

### టీఆర్పీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది

### టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్

### రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 26:** బీసీల కోసం పోరాడే నాయకుడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన నె అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ అన్నారు. తమ టీఆర్పీ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ జ్యోతి పండాల్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి పండల్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగంలో రిజర్వేషన్ కి సంబంధించి 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ ఉండకూడదని ఎక్కడ కూడా రాయబడలేదుని గుర్తు చేశారు. 50 శాతం సీలింగ్ అనేది కేవలం సుప్రీంకోర్టు నిర్ణయించి అమల్లోకి తీసుకువచ్చిన రూలు మాత్రమే నని అన్నారు. అలాగే కాన్స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ అయినా ఆర్టికల్ 15(4), 16(4), 16 (4%ూ), 16(4దీ%) కూడ 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ ఉండకూడదని ఎక్కడ కూడ రాయబడలేదు, చెప్పబడలేదని అన్నారు. కానీ మనకు స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈ అగ్రవర్ణాల పార్టీలు, అగ్రవర్ణాల నాయకులు బీసీలను ఎలా అనగదొక్కాలని తీసుకొచ్చిన సీలింగ్ మాత్రమే ఇది అని అన్నారు. మండల కమిషన్ తీసుకొచ్చినప్పుడు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని బీసీలను మభ్యపెడుతూ.. మోసం చేస్తూ, లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కేవలం 17 శాతం రిజర్వేషన్ పరిమితం చేసి బీసీలను ఎలా అనుగదొక్కాలని చూస్తున్నారన్న అంశం చాలా స్పష్టంగా అర్థం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల కోసం ప్రశ్నించే, పోరాడే నాయకుడు కేవలం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఒకే ఒక్కడు అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను అని ఆమె అన్నారు. అలాగే బీసీలకు న్యాయం జరగాలన్న కేవలం టిఆర్పి పార్టీతో మాత్రమే న్యాయం జరుగుతుందని బిసి సామాజిక వర్గానికి తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. ఎందుకంటే ఇతర పార్టీలో ఉన్న బీసీలకు కూడ న్యాయం జరగాలంటే తీన్మార్ మల్లన్న తోనే సాధ్యమవుతుందని జ్యోతి స్పష్టం చేశారు. బీసీల కు న్యాయం జరగాలన్న రాజ్యాధికారం రావాలన్న, యువత, బిసి ప్రజలు ఈ లోకల్ బాడీ ఎలక్షన్స్ లో సర్పంచ్ గా వార్డ్ మెంబర్స్ గా పోటీ చేయాలని అన్నారు. బీసీలు ఎవరైతే ఈ సర్పంచ్ ఎలక్షన్స్ లో పోటీ చేస్తారో వారికి టిఆర్పి పార్టీ నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుందని, మీ గెలుపు దిశగా టిఆర్పి పార్టీ పనిచేసి మిమ్మల్ని విజేతలుగా నిలబెడుతుందని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా సర్పంచ్ గాని, వార్డ్ మెంబర్స్ కి పోటీ చేయాలనుకుంటే ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులను సంప్రదించవచ్చు అని అన్నారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు - అనిల్ కుమార్ - 9247374451, సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు - బిక్షపతి - 9704951951, మెదక్ జిల్లా అధ్యక్షుడు - ప్రవీణ్ కుమార్ - 9542854882 లను ఫోన్లో గాని నేరుగా గాని కలిసి మద్దతు మద్దతు పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ హర్ష, హైదరాబాద్ ఉమ్మడి సోషల్ మీడియా ఇంచార్జ్ ఆనే గుంట శ్రీకాంత్ ముదిరాజ్, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు శీను, జహీరాబాద్ మండల అధ్యక్షుడు రాకేష్ ముదిరాజ్, మొగుడంపల్లి మండల ప్రధాన కార్యదర్శి లతీఫ్, యూసుఫ్, సచిన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మారుమోగిన అయ్యప్ప నామస్మరణ

### పడిపూజ కార్యక్రమం తిలకించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి..

### కలశాలలు కోలాటాలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



**సూర్య ప్రతినిధి వనపర్తి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుభ్రహ్మణ్య షష్టి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహా పడిపూజ కావడి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా మహా ఆర్భాటంగా కొనసాగింది శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో ప్రారంభించి స్థానిక అంబా భవాని ఆలయంలో స్వామివారికి అభిషేకించే కలశాలను , పాలతో నింపిన కావడులను పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి మేళ తాళాలు భాజా భజంత్రీలు కోలాటాలు బతుకమ్మలతో శోభాయాత్రగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని అక్కడ గణపతి , సుబ్రహ్మణ్య స్వామి , హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలతో త్రిమూర్తులకు అష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పలు చేసే నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు సాయంత్రం 6:30 గం'లకు జరిగే మహా పడి పూజా కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , ప్రధాన కార్యదర్శి పొగాకు అనీల్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ , ఉపాధ్యక్షులు లింగేశ్వర్ , అర్చకులు జోషి రవికాంత్ , జంగం నటరాజ్, అనీల్ , గురు స్వాములు ఉమా మహేశ్వర రెడ్డి , కందే నరేష్ , నరేంధర్ రెడ్డి, రఘావేంద్ర చారి , మోహన్ రెడ్డి , కవీంధర్ రెడ్డి , మద్దిగట్ల బాలకృష్ణరెడ్డి, సత్యం సాగర్, యాది రెడ్డి, శ్రావణ్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి , రాజశేఖర్ , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , , నరేష్ స్వామి , భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ , నితిన్ చారి , వేముల సంతోష్ , విశ్వనాథం సాయి భీమ కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



## భయం అంటే..

**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రభాత సూర్య) :**

ఓ వ్యతిరేక భావన..
ఓ తిరస్కార భావన..
ఓ ప్రమాద వేదన..
ఓ అసహాయ పరిస్థితి..
ఓ నిస్సహాయ స్థితి..
ఓ సంకట పరిస్థితి..
ఓ అపనమ్మకం..
ఓ బలహీన స్థితి..
ఓ అధైర్యస్థితి..
ఓ అచేతన స్థితి..
ఓ ఆందోళన..
ఓ నిరాశ..
ఓ నిస్పృహ..
ఓ నష్ట సంకేతం..
ఓ మరణ సంకేతం..
సమిష్టి తీవ్రవ్యతిరేక భావనల..
మానసిక స్థితి స్పందన..



-కొండూరి కోటిబాబు




## కుక్కల దాడిలో మేక పిల్లలు మృతి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్26( ప్రభాత సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గవ్వల సీతయ్య యాదవ్ కొట్టంలో వీధి కుక్కలు దాడి చేయడంతో 8 మేక పిల్లలలో, ఐదు మేక పిల్లలకు గాయాలు మూడు మేక పిల్లలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మేకలను కొట్టుకొని కాపరికి వెల్లిన గవ్వల సీతయ్య పిల్లలను కొట్టంలో ఉంచేసరికి ఎవరూ లేని సమయంలో కుక్కలు కొట్టంలోకి చొరబడి దాడి చేశాయి.





## దువ్వ వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 26(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంనికి చెందిన దువ్వ విజయలక్ష్మి- అంజయ్య దంపతుల కుమారుడు రాఘవేంద్ర -గాయత్రీ దేవి దంపతుల కళ్యాణం శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో వారి కళ్యాణ మహోత్సవనికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,అందె యాదయ్య యాదవ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ గౌడ్, సూర పెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్ల ఐలయ్యకు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 26( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బిర్ల ఐలయ్యను హైదరాబాదు అసెంబ్లీ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పా ర్టీ మునుగోడు నియోజకవర్గం మైనా ర్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే యాదాద్రి భువనగి రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాబోయే రోజుల్లో రాజకీయంగా ఇంకా ఎదగాలని అన్నారు.

## మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ గుప్త వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 26( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ స్వర్గీయ మంచికంటి జనార్ధన్ గుప్తా ప్రథమ వర్ధంతికి హాజరై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ .ఈ కార్యక్రమంలో శ్రీరాముల నరసింహ, కొండ గిరి ,రాచకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మంచికంటి జనార్ధన్ గుప్త ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 26( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ స్వర్గీయ మంచికంటి జనార్ధన్ గుప్తా ప్రథమ వర్ధంతికి హాజరై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉప్పల లింగస్వామి .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, అందె యాదయ్య యాదవ్, మారగోని శంకర్ గౌడ్, అబ్బన గోని వంశీ, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**సంగారెడ్డి కలెక్టరేట్లో గుర్తింపు పొందిన పార్టీల సమావేశం... మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు నేటి నుండి నామినేషన్ లు.**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 26 :** మూడు విడుదల లో జరగనున్న సర్పంచ్ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతల్లో జరుగునున్న సర్పంచ్ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు , అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ అన్నారు . ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల జరిగేలా చూడాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. పార్టీల నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని, కరపత్రాల ముద్రణకు ప్రచార సామాగ్రి ముద్రణకు ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన అన్ని రకాల అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పంచాయితీ ఎన్నికల కు సంబంధించి ప్రత్యేక కంట్రోల్ రూమ్ కలెక్టరేట్లో నెంబర్ 08455- 276155 ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు గురువారం నుండి నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ ఇన్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు కోసం ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ బృందాలు వారికి కేటాయించిన రూట్లో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరును తదితర అంశాలను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో జిల్లాలో ఏడు మండలాలలో 136 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు మొదటి దశ ఎన్నికల నిర్వహణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచార సామాగ్రి, ముద్రణ కోసం, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఆడియో వీడియో పోస్టర్లు సోషల్ మీడియా కంటెంట్ విడుదలకు ముందే ఎం సి ఎం సి( మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ) అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. వివిధ మీడియాలలో ప్రచార కంటెంట్ ను పర్యవేక్షించడం పేడు న్యూస్ ను గుర్తించడం మరియు నివేదికలు పంపించడం అభ్యర్థులు ఏ రకమైన ప్రచార కాంటెంట్ ను ఉపయోగించిన ఎంసీఎంసీ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రచార నికి సంబంధించి న కంటెంట్ , పోస్టర్లు వంటి అంశాలకు సంబంధించిన అనుమతులపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు అనుమతులు లేకుండా చేపట్టే ప్రచారం సోషల్ మీడియాలో నియమా వాళ్ళకి విరుద్ధంగా చేసే పోస్టులు తప్పుడు ప్రచారం చెల్లింపు వార్తలపై ఎం సి ఎం సి కమిటీ నిరంతరం పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార సామాగ్రిని ముద్రించే ప్రింటర్స్ యజమానులు తప్పనిసరిగా ఎన్నికల సామాగ్రిపై తమ ముద్రించిన ఎన్నికల సామాగ్రి సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్ అడ్రసు, ఫోన్ నెంబర్ లాంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సమయంలో బ్యాంకు ఖాతాను సమర్పించాలని తమ ఎన్నికల ఖర్చు లావాదేవీలను ఆ సంబంధిత బ్యాంకు ఖాతా నుండి ఖర్చు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సంఘం నిర్ణయించిన మేరకు మాత్రమే ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు పెట్టాలని అన్నారు.ఈ సమావేశం లో భారతీయ జనతా పార్టీ తులసి ప్రకాష్ రెడ్డి, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) జయరాజు, ఆల్ ఇండియా మజిలీస్ ఈ ఇతహదుల్ ముస్లిమాన్,యాకూబాలి, తెలుగుదేశం పార్టీ బందయ్య,సిపిఐ పార్టీ ఎండి మహసూద్ ఖాన్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు ప్రతి భారతీయుడికి అందిననాడే అంబేద్కర్ కు ఘన నివాళి : పెరమండ్ల ప్రమోద్ కుమార్

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**




**మునుగోడు నవంబర్ 26(ప్రభాత సూర్య):** విభిన్న సంస్కృతులు జాతులు భాషలు ప్రాంతాలు కలిగిన భారతదేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించి అనేక అసమానతలు రూపు మాపడానికి కృషి చేసిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పెరమండ్ల ప్రమోద్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో భారత రాజ్యంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా పెరుమాళ్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..భారతదేశంలో ఎలాంటి వివక్షతకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయి అంటే అది రాజ్యాంగం గొప్పతనమే అని చెప్పొచ్చు..అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైనా భారతదేశంలో మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.అందరిని సమానంగా చూడాలి,సమాన అవకాశాలివ్వాలి,ఎవరికయినా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారం పొందవచ్చని అన్నారు..కొన్ని కొన్ని దేశాల్లో రాజ్యాంగం ఆధారంగా,కొన్ని దేశాల్లో మతాల ఆధారంగా పాలించబడుతున్నాయి అన్నారు.రాజ్యాంగ ఫలాలు ప్రతి భారతీయుడికి అందిననాడే డాక్టర్ అంబేద్కర్ కు నిజమయిన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమములో పెరుమాళ్ల ప్రమోద్ కుమార్,గోలి రామదాసు, రెడ్డిమల్ల యాదగిరి, పెరుమాల్ల ప్రతాప్, బొల్లు సైదులు, నీరుడు సైదులు,బసనగర ముత్యాలు,గంగుల కృష్ణయ్య,గోలి శ్రీనివాస్,ముచ్చపోతుల శ్రావణ్, దుర్గాప్రసాద్,బసనగర రాము,అద్దంకి అంజయ్య, ముచ్చపోతుల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంవిధాన దివస్ - తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్ ఆధ్వర్యంలో సంవిధాన ర్యాలీ

**కూకట్ పల్లి, నవంబర్ 26 (ప్రభాత సూర్య) :** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గొప్ప రోజు సంవిధాన దివస్ సందర్భంగా ఎన్ఎస్యూఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎస్.ఆర్. నగర్ లో సంవిధాన ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ ప్రతిమ కు పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ విలువలను కాపాడతామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, ఎన్ఎస్ యుఐ నాయకులు రిత్విక్, జీవన్, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొనారు.



# మాటల్లో కాదు - మార్కెట్‌లో న్యాయం కావాలి!

## సానుభూతి కాదు, మద్దతు ధరకు చట్టబద్ధతే రైతుకు నిజమైన రక్షణ కవచంలి

**అనంతపురం, నవంబర్ 26(ప్రభాత సూర్య):** తెలుగు రాష్ట్రాల్లో అన్నదాత పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది ,ఏ పంట చూసినా అధిక పెట్టుబడులు, ప్రకృతి విపత్తులు, మార్కెట్ మోసాలు, దళారుల సిండికేట్లు, ప్రభుత్వ వైఫల్యాలు ,చివరికి రైతు కంట కన్నీళ్లు అన్న చందాన వుంది . ఒకవైపు వాతావరణ మార్పులు, అకస్మాత్తు వర్షాలు, తీవ్ర ఎండలు, రైతును దెబ్బతీస్తుంటే, మరోవైపు మార్కెట్‌లో గిట్టుబాటు ధర రాక రైతు ఆర్థికంగా, మానసికంగా కృంగిపోతున్నాడు. చెమటోడ్చి పండించిన పంటకు కనీసం పెట్టుబడిలో పదోవంతు కూడా రాకపోవడం రైతును తీవ్ర నిరాశకు గురిచేస్తుంది.. ఇవి ఒక్కరోజులో పుట్టిన సమస్యలు కావు. దశాబ్దాలుగా పేరుకుపోయిన వ్యవస్థాగత వైఫల్యాలు. ఏ ప్రభుత్వం మారినా,నాయకుల ఉపన్యాసాలలో మాత్రమే రైతు 'రాజు'గా కీర్తించబడుతున్నాడు, ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా ఉపయోగ పడుతున్నాడే తప్ప, వాస్తవ రూపంలో పరిస్థితి ఎప్పుడూ ఆందోళనకరంగానే వుంటుంది. ఈసారి పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఉల్లి పంటకు మార్కెట్‌లో సరైన ధర రాక, రవాణా ఖర్చులు, కూలీల ఖర్చులు కూడా గిట్టక రైతులు పొలాల్లోనే వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడింది. పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి ప్రధాన పంటల ధరలు కూడా మద్దతు ధర కంటే చాలా తక్కువగా ఉండటం రైతును నష్టాలపాలుచేస్తున్నాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన బయోమెట్రిక్, కిసాన్ కాపస్ యాప్ వంటి కొత్త నిబంధనలు కూడా రైతుకు సంకటంగా మారాయి. ఇంకా అరటి, బత్తాయి వంటి ఉద్యాన పంటల రైతులదీ ఇదే పరిస్థితి. దళారుల దోపిడీ, మార్కెట్ సదుపాయం లేకపోవడం రైతన్నను నిస్సహాయుడిని చేస్తున్నాయి..





### రైతుకు నష్టం - దళారులకు లాభం: ఈ దోపిడీకి అడ్డుకట్ట ఎక్కడ?

తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ మార్కెట్‌ను నియంత్రిస్తున్నది రైతు కాదు %-% దళారి వ్యవస్థ. రైతు పండిస్తాడు, దళారి ధర నిర్ణయిస్తాడు, వినియోగదారుడు అధిక ధర చెల్లిస్తాడు. మధ్యలో జరిగేది మొత్తం దోపిడీనే.

### ధరలపై దళారుల ఆధిపత్యం

గ్రామాల్లోనే ధరలు తగ్గించే ప్రచారాన్ని దళారులు మొదలుపెడతారు. "డిమాండ్ లేదు", "పంట ఎక్కువైంది", "ఎగుమతులు ఆగిపోయాయి" అంటూ రైతుల్లో భయాన్ని నింపుతారు. పంటను నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో, చెప్పిన ధరకే రైతులు పంటను అమ్మకానికి అంగీకరించాల్సి వస్తుంది.

### నాణ్యత పేరుతో భారీ కోత

పత్తి, ఉల్లి వంటి పంటల్లో వర్షం పడితే నాణ్యతతగ్గింది' అనే సాకుతో క్వింటాల్‌కు ?500 నుంచి ?2000 వరకు కోత పెట్టేస్తున్నారు. దీంతో రైతుకు కనీసం పెట్టుబడి కూడా తిరిగి రావడం కష్టమవుతోంది.

### ఉద్యాన పంటలపై 'సమయపు ఉచ్చు'

అరటి, బత్తాయి వంటి పండ్లు 24 నుంచి 48 గంటల్లోపే అమ్మాల్సి ఉంటుంది. ఈ అత్యవసర పరిస్థితి దళారులకు లాభ మార్గమవుతుంది. దళారులు అడిగిన రేటుకే రైతులు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి. రైతుకు తనకు నచ్చిన ధరకు అమ్ముకునే స్వేచ్ఛ ఉండదు.

### గిడ్డంగులలో దళారి రాజ్యం

తక్కువ ధరకు కొనుగోలు చేసిన పంటను దళారులు నెలలు నిల్వచేసి, డిమాండ్ పెరిగినప్పుడు మూడు రెట్లు అధిక ధరలకు అమ్ముకుంటారు. నష్టాల్లో మునిగేది రైతే... లాభాలు మాత్రం దళారుల జేబుల్లోకి..

### వ్యవసాయ సంక్షోభానికి మూల కారణాలు:

**ఈ వ్యవస్తే రైతుకు వ్యతిరేకంగా ఉంది అనడానికి కొన్ని ముఖ్య కారణాలు**

నిల్వ సదుపాయాల కొరత: గ్రామీణ ప్రాంతాల్లో శీతల గిడ్డంగులు, గోదాములు చాలా తక్కువ. ఉన్న వాటి అద్దెను చిన్న, మధ్య తరహా రైతులు భరించలేరు. నిల్వ చేయలేకపోవడం రైతుకు అత్యంత పెద్ద సంకటంగా మారింది. పంట బీమా అందని ద్రాక్ష: ప్రీమియం చెల్లించినా పరిహారం ఆలస్యం అవుతోంది. వచ్చే మొత్తం నష్టానికి సరిపోవడం లేదు. క్షేత్ర స్థాయిలో పారదర్శకత లేకపోవడం వల్ల బీమా పథకం రైతుకు పూర్తి ఉపశమనం ఇవ్వలేకపోతోంది. మార్కెట్ సమాచారం రైతుకు అందని స్థితి : అంతర్జాతీయ ధరలు, వారపు ట్రెండ్స్, ఏ పంటకు డిమాండ్ ఉందో తెలియకపోవడం వల్ల దళారి చెప్పిందే నిజమని నమ్మాల్సి వస్తోంది. గ్రామ స్థాయిలో సమాచార వ్యవస్థ లేకపోవడం రైతుని చీకట్లో నడిపిస్తోంది.

### శాశ్వత పరిష్కారం ఏమిటి?

మద్దతు ధరకు చట్టబద్ధతే రైతుకు రక్షణ కవచం!

ప్రభుత్వాలు ప్రకటించే ప్యాకేజీలు, రుణ మాఫీలు రైతుకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే. వ్యవస్థను పూర్తిగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది.

### మద్దతు ధరకు చట్టపరమైన హామీ

ప్రభుత్వాలు ప్రకటించే మద్దతు ధర కంటే తక్కువకు కొనడం చట్టపరంగా నేరం కావాలి. దీనివల్ల దళారుల దోపిడీ పూర్తిగా తగ్గుతుంది. రైతుకు కనీస ఆదాయం హక్కుగా లభిస్తుంది.

### ప్రతి మండలంలో ఆధునిక నిల్వ కేంద్రాలు

శీతల గిడ్డంగులు, పంట గోదాములు, డ్రైయింగ్ యార్డులను ప్రభుత్వం నిర్మించి, రైతులకు తక్కువ అద్దెకు ఇవ్వాలి. అప్పుడు రైతు వెంటనే అమ్మకుండా నిల్వ చేసుకొని, మంచి రేటు వచ్చినప్పుడు అమ్ముకునే వీలుంటుంది.

### రైతు %-% వినియోగదారుల ప్రత్యక్ష మార్కెట్లు

'రైతు బజార్ల'ను మరింతగా విస్తరించాలి. ఈ-నామ్ వంటి డిజిటల్ వేదికలను బలోపేతం చేయాలి. మొబైల్ ఆధారిత ధరల ప్లాట్‌ఫారమ్‌లు అందుబాటులోకి వస్తే, మధ్యవర్తుల పాత్ర తగ్గి, రైతు లాభం నేరుగా పెరుగుతుంది.

**పంట బీమాలో వేగం, పారదర్శకత:**

డ్రోన్ సర్వేలు, ఆధునిక సాంకేతికత ద్వారా నష్టాన్ని 7-10 రోజుల్లో అంచనా వేయాలి. పరిహారాన్ని 30 రోజుల్లో రైతు ఖాతాలో జమ చేసే విధంగా పూర్తిగా కొత్త విధానం తీసుకురావాలి. రైతు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది. రైతు కన్నీరు కేవలం వ్యక్తిగత బాధ కాదుబీ అది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పు లాంటిది . ప్రకృతి వైపరీత్యాల నుంచీ, మార్కెట్ దోపిడీ నుంచీ రైతును రక్షించడం అనేది ఏ ప్రభుత్వానికి అయినా కనీస బాధ్యత.. సానుభూతి కాదు... చట్టపరమైన రక్షణ కావాలి. వాగ్దానాలు కాదు... వ్యవస్థాగత మార్పులు కావాలి. అప్పుడే రైతు ఆర్థికంగా పురోగతి సాధిస్తాడు. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.



**రైతు అభివృద్ధే దేశాభివృద్ధికి చిరునామా.**

**జి. అజయ్ కుమార్**

**వ్యవసాయ నిపుణులు**

# ప్రీ ప్రైమరీ చిన్నారులచే ఎల్లోడే

## పాఠశాల కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్

**పెబ్బేరు నవంబర్ 26 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం శ్రీకృష్ణవేణి హై స్కూల్ ప్రీ ప్రైమరీ చిన్నారులచే ఎల్లోడే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎల్లో కలర్ డ్రెస్సులు ధరించి ఎల్లో కలర్ కలిగినటువంటి పండ్లను మరియు ఆహార పదార్థాలను తయారుచేసి ఎల్లో కలర్ యొక్క ఉపయోగాల మరియు ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది పసుపు కలరు అన్ని శుభకార్యాలకు చాలా పవిత్రంగా వాడుతారని మరియు అంటిబెటిక్ గా మరియు విద్యార్థుల యొక్క కాన్సన్ట్రేషన్ పెరగడానికి కూడా యెల్లో కలర్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రవాణాకు సంబంధించినటువంటి స్కూల్ బస్సులు గాని మరియు ప్రత్యేకమైన బోర్డ్స్ గాని ఎల్లో కలర్ లో ఉంటాయని ఎల్లో కలర్ మానవులకంతా ఆకర్షణీయంగా ఉంటుందని ఎల్లో డే యొక్క ప్రాముఖ్యత విద్యార్థులతో తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ మహిళా టీచర్లు శశికళ పద్మ ప్రవల్లిక మానస అనూష సురేఖ జ్యోతి నహిత సుల్తానా మహాలక్ష్మి . ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు






# ప్రాథమిక విధులును పాటించవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉంది

## సీనియర్ సివిల్ జడ్జ్.వి రజిని







**పెబ్బేరు నవంబర్ 26 ప్రభాత సూర్య:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపాలిటీలో మత్స్యశాఖ కళాశాల విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన సదస్సు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజిని నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ అధికరణ 32 రాజ్యాంగానికి గుండె వంటిది అని అన్నారు. ఏ వ్యక్తికైనా ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు ఆ వ్యక్తి 32 అధికరణ ప్రకారం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు అని తెలియజేశారు. ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్న విధంగానే ప్రాథమిక విధులను పాటించవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పైన కూడా ఉంది అని తెలియజేశారు. ప్రతి పౌరుడు కూడా రాజ్యాంగం పట్ల మరియు రాజ్యాంగం కల్పించిన హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. అధికరణ 39 ప్రకారం అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సకారం . కళాశాల లెక్చరర్స్. విద్యార్థులు. పాల్గొన్నారు.



# లీప్ ఇంజిన్ ఎమ్మార్వో ప్రారంభోత్సవంలో వర్చువల్ గా ప్రారంభించిన పీఎం, పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





**గండిపేట : సూర్య ప్రతినిధి:** నగర శివారు శంషాబాద్‌లోని జీఎమ్మార్ ఏరోపార్క్‌లో ప్రపంచ ప్రఖ్యాత సఫ్రాన్ ఏరోస్పేస్ సంస్థ నెలకొల్పిన లీప్ ఇంజన్ ఎమ్మార్వో ప్రారంభోత్సవం, అలాగే ఎం88 ఎమ్మార్వో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు, సఫ్రాన్ ఏరోస్పేస్ ప్రతినిధులు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. దేశంలో రక్షణ, వైమానిక రంగ బలోపేతానికి కీలకమైన ఈ ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. తాము సఫ్రాన్ ఎం88 మిలిటరీ ఇంజిన్ ఎమ్మార్వో కొరకు కూడా శంకుస్థాపన చేశామమని, ఫ్రాన్స్ వెలుపల రాఫెల్ ఇంజిన్లకు అటువంటి మొదటి సదుప ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్ నేవీ వేగంగా పెరుగుతున్న రాఫెల్ ఫ్లీట్ కు ఈ ఎమ్మార్వో సౌకర్యం మద్దతు ఇస్తుందన్నారు. డిఫెన్స్ ఏవియేషన్ హబ్‌గా తెలంగాణ తన ప్రత్యేకతను చాటుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా హైదరాబాద్%–%బెంగళూరు డిఫెన్స్ తయారీ కారిడార్ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాలని ఆహ్వానించారు.





# కలెక్టర్ సేల్ డిడిని రద్దు చేయాలి

## లోకాని ప్రభాకర్ .. లోకాని హిందూ

**నల్గొండ నవంబర్ 26 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణ కేంద్రంలో బుధవారం లోకాని ప్రభాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేను అనగా లోకాని ప్రభాకర్ తండ్రి కోటయ్య నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం రాజుపేట గ్రామము. లోకాని కోటయ్యకు ఇద్దరు కుమారులు తనకున్న 13 ఎకరాల భూమిని సమానంగా మా అన్నదమ్ముల పేరున రిజిస్ట్రేషన్ చేశారు. గత రోజుల క్రితం మా తల్లి అనారోగ్యంతో హాస్పటల్లో వైద్యం చేపించగా ఆయా ఖర్చుల మేరకు హాస్పటల్లో ఐదు లక్షల రూపాలు అయ్యాయి. ఇట్టి డబ్బులను ఇద్దరం అన్నదమ్ములు సమానంగా ఖర్చు చేశాము, అదే తరుణంలో మా తల్లి మరణించగా మా తండ్రి కోటయ్య ఆలన,, పాలన చూసుకోవడానికి ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు దీంతో ఆర్డీవో పిలిపించి ఇద్దరు అన్నదమ్ములు ఒక్కొక్కరు నెలకు 8000 రూపాయలు చొప్పున అనగా మొత్తం 16000 మీ యొక్క తండ్రి ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. దానికి నేను అంగీకరించాను, పెద్ద కుమారుడైన నేను లోకాని ప్రభాకర్, మా తండ్రి లోకాని కోటయ్య ఏపీజీవీబీ బ్యాంకు ఖాతా కరెక్ట్ లేనందువలన నా యొక్క ఖాతా నుండి, ఫోన్ పే, ఇతర ఆన్లైన్ ద్వారా మా తండ్రి ఖాతాలోకి జమ కావడం లేదు, కావున ఇట్టి విషయంపై పలుమార్లు ఆర్డిఓని సంప్రదించగా రేపు మాపు, సరి చేస్తామని అని కాలయాపనం చేశారు. అదేవిధంగా ఇట్టి విషయంపై కోటయ్య ఏపీజీవీబీ ఖాతా నెంబర్ తప్పుగా ఉన్నందున కలెక్టర్, డి డబ్ల్యు ఓ, తెలియపరిచాము. వారు ఇచ్చిన సమాధానం ఖాతా నెంబరు సరి చేస్తామని తెలిపారు. ఇంతలోనే నెలరోజుల గడువుతో లోకాని ప్రభాకర్ పేరున ఉన్న భూమిని మా తండ్రి కోటయ్య పేరు మీదికి సేల్ డిడి బదిలీ చేశారు. ఈ విషయంపై ఆర్డీవో అడగగా కలెక్టర్ చేయమన్నారని సమాధానం తెలిపారు. అదేవిధంగా తిప్పర్తి మండల ఎమ్మార్వోని అడగగా ఆర్డిఓ చేయమన్నారు చేశానని సమాధానం ఇచ్చారు. అదేవిధంగా సేల్ డిడిని ఎలా చేస్తారని ఎమ్మార్వో ని



అడగగా గిఫ్ట్ డిడి అని చేసినామని సమాధానం తెలిపారు. సేల్ డీడ్ మా తండ్రి కోటయ్యకు భూమిని బదిలీ చేయడంలో కర్త కర్మ క్రియ అన్ని తానై ఓ రిటైర్డ్ ఆర్డీవో భిక్షా నాయక్ పలుకుబడితో ఈ విధంగా జరిగిందని సమాచారం ఇచ్చారు. కలెక్టర్, ఉన్నత అధికారులు దీనిపై నిజా,నిజాలు పూర్తిస్థాయిలో విచారించి న్యాయం చేసి సేల్ డిడిని రద్దు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో లోకాని శ్రీదేవి , లోకాని అరుణ్, పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**గండిపేట సూర్య ప్రతినిధి:** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుధవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాసేవ సమితి అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదర్షాకోట్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, నార్సింగి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కుమార్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేష్, లాగే నతనియల్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మాల వేసుకునే వారికి నిబంధనలు.. బీజేపీ నేత చికోటి ప్రవీణ్ ఆగ్రహం

**మాల వేసుకుంటే ప్రభుత్వం 40 రోజులు సెలవులు ఇస్తుందా అని నిలదీత**

**ఇతర మతస్తుల పండుగలకు అలవెన్సులు ఇస్తారని ఆగ్రహం**

**హిందువుల పండుగలకే ఇలాంటి నిబంధనలు తెస్తారన్న చికోటి ప్రవీణ్**



అయ్యప్ప మాల ధరించిన ఉద్యోగులు, ధరించాలనుకునే వారు సెలవులు పెట్టాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులు సూచించడంపై బీజేపీ నేత చికోటి ప్రవీణ్ స్పందించారు. అయ్యప్ప మాల ధరించిన కంచన్‌బాగ్ ఎస్సైకి డీఎస్పీ మెమో జారీ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవులు పెట్టి మాల ధరించాలని చెబుతున్నారని, మరి 40 రోజుల పాటు పోలీసులకు ప్రభుత్వం సెలవులు మంజూరు చేస్తుందా అని ఆయన ప్రశ్నించారు. మెమోలో గడ్డం పెంచవద్దని, సాధారణ దుస్తుల్లో విధులకు హాజరు కావొద్దని పేర్కొనడం ఏమిటని ఆయన నిలదీశారు. మాలధారణ అనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని, దీనిని ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. ఇతర మతస్తుల పండుగలకు సెలవులు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకాలు అందిస్తూ, పని గంటలు తగ్గిస్తారని ఆయన అన్నారు. హిందువుల పండుగలకే ఇలాంటి నిబంధనలు ఎందుకు విధిస్తారని ఆయన ప్రశ్నించారు. హిందువులు, అయ్యప్ప స్వాములు వీధుల్లోకి వస్తే పరిస్థితి వేరుగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతలు పరిరక్షించాల్సిన పోలీసు శాఖలోనే ఇలాంటి పొరపాట్లు జరిగితే ఎలా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే పోలీస్ శాఖ ఉందని, పోలీసులకు ఆయన ఆదేశాలు జారీ చేయడం లేదా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో హిందూ వ్యతిరేకిగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.